మరమ్మతులకు మోక్షమెప్పుడో..!

- నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


గుంతలమయంగా మారిన రోడ్డు


శంకుస్థాపన చేసిన శిలాఫలకం

బాల్కొండ: అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతల మయంగా మారడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముప్కాల్ మండల కేంద్రం నుంచి మెండోరా మండల కేంద్రం వరకు నిర్మించిన తారు రోడ్డు పెద్ద పెద్ద గుంతలుగా మారాయి. వీటి మరమ్మతులకు కోసం గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కానీ పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. దీంతో మరమ్మతులకు మోక్షమెప్పుడో అంటు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులకు గత ప్రభుత్వం రూ. 1.55 కోట్ల నిధులను ఏడాది క్రితం మంజూరు చేసింది. పనులకు గత పాలకులు శంకుస్థాపన కూడా చేశారు. కానీ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. ముప్కాల్, మెండోరా రెండు మండల కేంద్రాల మధ్య తారు రోడ్డు నిర్మించాలని 2017లో రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. అదే ఏడాది పనులు పూర్తయ్యాయి. పనులు పూర్తయిన నాటి నుంచి రోడ్డు గుంతల మయంగా మారింది. మాజీ సీఎం కేసీఆర్ ఎస్సారెస్పీ వద్ద ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకం శంకుస్థాపనకు రావడంతో జాతీయ రహదారి 44పై భారీ ట్రాఫ్ జామ్ ఏర్పడింది. దీంతో ట్రాఫిక్‌ను మళ్లీస్తు ఈ రోడ్డు గుండా పెద్ద పెద్ద వాహనాలను తరలించారు. దీంతో అదే సమయంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. తర్వాత రోడ్డుకు స్వల్ప మరమ్మతులు చేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు. నాటి నుంచి పెద్దపెద్ద గుంతలగా మారిన రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. వర్షాకాలంలో రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లో నీరు నిలవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేసినా ప్రారంభించడంలో సంబంధిత అధికారులు, అలసత్వం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ రోడ్డు గుండా వెళ్తున్న ఓ ఆటో 2018లో రోడ్డు పక్కనే ఉన్న బావిలో పడింది. ఈ ఘటనలో 11 మంది జలసమాధి అయ్యారు. ఇకనైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

త్వరలో పనులు చేపడతాం

రోడ్డు మరమ్మతుల కోసం గతంలోనే నిధులు మంజూరయ్యాయి. పనులను త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

– షరీఫ్, పంచాయతీరాజ్ ఏఈ, బాల్కొండ

పడగల్‌లో ఆరుగురికి టీచర్ ఉద్యోగాలు


ఒకేసారి ఉద్యోగాలు సాధించిన దంపతులు రాజశేఖర్, రేణుక


గైని సునీల్


సుష్మ


విజయ్

- వీరిలో ఒకేసారి ఉద్యోగం పొందిన దంపతులు


రజిత

వేల్పూర్: మండలంలోని పడగల్‌లో జక్కుల రాజశేఖర్, రేణుక, గైని సునీల్, సుష్మ, తలారి విజయ్, పింజ రజిత ఒకేసారి ఆరుగురు టీచర్ ఉద్యోగాలు పొందారు. వీరిలో దంపతులైన జక్కుల రాజశేఖర్, రేణుక ఇదే రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగాలు పొందడం విశేషం. అంతేగాక రేణుకకు సొంత గ్రామమైన పడగల్‌లో పోస్టింగ్ రావడం మరో విశేషం. టీచర్లుగా ఎంపికైన వారిలో ఐదుగురు ప్రత్యేక(అంగవైకల్యం గల పిల్లలకు బోధించే) ఉపాధ్యాయులు కాగా, ఒకరు ట్రైబల్ వెల్ఫేర్‌లో పీఈటీ టీచర్‌గా ఉద్యోగాలు సాధించారు. ప్రత్యేక ఉపాధ్యాయులుగా నియామకం పొందిన వీరు శనివారం రాత్రి నియామక పత్రాలు అందుకోగా, పీఈటీగా ఎంపికైన రజిత గత నెలలో జరిగిన సాధారణ టీచర్ల రిక్రూట్‌మెంట్‌లో నియామకమయ్యారు. రాజశేఖర్, సునీల్ ప్రాథమిక విద్యాభ్యాసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగగా, వారు నిర్మల్ జిల్లా వడ్యాల్, సారంగపూర్‌లో స్కూల్ అసిస్టెంట్లుగా నియమితులయ్యారు. పీఈటీ రజితకు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో ఉద్యోగం పొందారు.

సుష్మ బోధన్ మండలం హున్సా, విజయ్ ఎడపల్లి మండలం సాటాపూర్ ఫాం స్కూల్‌లో ఎస్జీటీ టీచర్లుగా నియామకం అయ్యారు. పడగల్‌లో ఒకేసారి ఆరుగురికి టీచరు ఉద్యోగాలు రావడంపై మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మన్మథ స్వామి పుణ్య క్షేత్రానికి పాదయాత్ర


పాదయాత్రగా బయలు దేరిన భక్తులు

రుద్రూర్: పోతంగల్ మండలం సుంకిని నుంచి కపిల్‌ధార్ మన్మథ స్వామి పుణ్య క్షేత్రానికి భక్తులు ఆదివారం పాదయాత్రగా బయలుదేరారు. సిద్ధి లింగేశ్వర మహరాజ్, సంతోష్ మహరాజ్ పాదయాత్రను ప్రారంభించారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో భక్తులు పాదయాత్రగా వెళ్లి కార్తీక పౌర్ణమి రోజున పుణ్యక్షేత్రం చేరుకుని దర్శనం చేసుకుంటారని పేర్కొన్నారు.

13 రోజుల పాటు 330 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని భక్తులు వెల్లడించారు. పాదయాత్రకు మండలంలోని పలు గ్రామల భక్తులు తరలివచ్చారు.

క్షుప్తంగా

అమరుల ఆశయాలను సాధించాలి



ఆర్మూర్: దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన వారి ఆశయాలను సాధించి వారి ఆచరణలో నడవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ కార్యదర్శి వర్గ సభ్యుడు వి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ చరిత్రలో అనే మార్పులకు విప్లవోద్యమాలే కారణమన్నారు. దుర్గంపుడి వెంకటకృష్ణ మరణం విప్లవోద్యమానికి తీరని నష్టమన్నారు. కార్యక్రమంలో ముత్తెన్న, చంద్రశేఖర్, ఠాగూర్, జక్కం శేఖర్, ఆకుల గంగారాం, తలారి గంగన్న, గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

కాలనీలో పరిసరాల పరిశుభ్రత



పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ విశాఖ కాలనీలో ఆదివారం కాలనీవాసులు 'ఆదివారం అరగంట' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు జక్కుల మోహన్, విశాఖ గంగా రెడ్డి, లక్ష్మీనర్సయ్య, జగదీశ్వర్, గజన్ లాల్, భోజారెడ్డి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

చెత్తాచెదారం తొలగింపు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛకాలనీ, సమైఖ్య కాలనీ కార్యక్రమంలో భాగంగా పేరుకుపోయిన చెత్తను తొలగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల శివరాజ్, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కొక్కెర భూమన్న, ఎర్ర భూమయ్య, రాజు, రవి, గణేశ్, రాజ్‌కుమార్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం



బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్‌లో స్థానిక గురడి రెడ్డి సంఘం సభ్యులు కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గంగాధర్, పీడీ రాజుకుమార్‌ను ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు శేఖర్‌రెడ్డి, గంగారెడ్డి, జైడి సాయన్న, నడ్పి సాయన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు తిమ్మాపూర్ విద్యార్థిని



మోర్తాడ్: బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రితిక ఎంపికైనట్లు హెచ్‌ఎం సమ్మిరెడ్డి, పీఈటీ సింధూజ తెలిపారు. ఈ నెల 9,10వ తేదీల్లో హన్మకొండలో నిర్వహించే 70వ రాష్ట్ర స్థాయి పోటీల్లో సింధూజ జిల్లా తరపున ఆడనుందని వెల్లడించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు, విద్యాకమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అభినందించారు.

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహిస్తామని అన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఎంజే ఆస్పత్రి అధినేత, చేయూత సేవా సంస్థ వ్యవస్థపకుడు డాక్టర్ మధుశేఖర్ జన్మదినం సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మధుశేఖర్‌ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంతో పాటు మామిడిపల్లి, పెర్కిట్‌లో ఉన్న పేదలకు చేయూత సంస్థ ప్రతినిధులు దుప్పట్లు అందజేశారు. రమేశ్, సిద్ధు, బాలు, రాకేశ్, ప్రశాంత్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు


జల్లాపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

- కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రుద్రూర్/ వర్ని: రైతులు అధైర్య పడొద్దని, నాణ్యత ప్రమాణాలు పాటించి పండించిన పంటకు మద్దతు ధర పొందాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారంలో ఆదివారం రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్‌తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పోతంగల్ విండో చైర్మన్ శాంతీశ్వర్ పటేల్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, మాజీ జడ్పీటీసీ పుప్పాల శంకర్, మాజీ జడ్పీ కోఆప్షన్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు. చందురు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్‌తో ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధరతో పాటు ప్రభుత్వం అందించే రూ. 500 బోనస్ అందుకోవాలని సూచించారు. చందూర్ మాజీ జెడ్పీటీసీ అంబర్ సింగ్, సొసైటీ చైర్మన్ అశోక్, గోవుర్ సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి పాల్గొన్నారు.

వీరన్నగుట్టలో..

రెంజల్: మండలంలోని వీరన్నగుట్టలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐడీసీఎంఎస్ చైర్మెన్ బానోత్ తారాచంద్‌నాయక్ ప్రారంభించారు. ప్రభుత్వం అందించే బోనస్ పై ఉన్న అనుమానాలను తొలగించుకోనాలని, సన్నాలు పండించే ప్రతీ రైతుకు బోనస్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాదవ్ గణేశ్‌నాయక్, రెంజల్ విండో చైర్మన్ మొయినొద్దీన్, జనవికాస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ తెడ్డు పోశెట్టి, నవీపేట్ మాజీ ఎంపీపీ సూరిబాబు, నాయకులు బుడ్డు, డైరెక్టర్లు సాయిలు, నారాయణ, హాజీఖాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.


వీరన్నగుట్టలో ప్రారంభిస్తున్న ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్


సాలూరలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్


యంచలో సొసైటీ డైరెక్టర్

సాలూరలో..

బోధన్: సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్, డీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. సొసైటీ సీఈవో బస్వంత్‌రావు పటేల్, రైతులు, నాయకులు అల్లె రమేశ్, కేజీ గంగారాం, సురేష్ పటేల్, ఖదీర్, మైదపు నాగరాజు, చిద్రపు అశోక్, రమేశ్, ఇల్తెపు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

యంచలో..

నవీపేట: మండలంలోని యంచలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగేపూర్ సొసైటీ డైరెక్టర్ సింధే ధర్మాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, రాజారెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

మాక్లూర్: మండలంలోని డీకంపల్లి, కల్లెడి, గుత్ప, రామచంద్రపల్లి, పలు గ్రామాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాక్లూర్ విండో చైర్మన్ బూరోల్ల అశోక్ ఆదివారం పరిశీలించారు. కొనసాగుతున్న కాంటాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న పోచారం, కాసుల బాలరాజు

రుద్రూర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. పోతంగల్ మండల కేంద్రంలో నిర్వహించిన పీఏస్ఆర్, కేబీఆర్ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులకు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్, మాజీ జడ్పీటీసీ శంకర్ పటేల్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, నాయకులు శాంతీశ్వర్ పటేల్, గందపు పవన్, గంట్ల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంథా మార్గదర్శి డీవీకే

బోధన్: విప్లవ కమ్యూనిస్టు యోధుడు, ప్రజాపంథా సిద్ధాంత మార్గదర్శి డీవీకే (దుర్గంపూడి వెంకట కృష్ణ) విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం సాలూర మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ నాయకులు ఆవిష్కరించారు. ఆ పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేశ్ మాట్లాడుతూ ఈ నెల 9న ఆర్మూర్‌లో డీవీకే విగ్రహావిష్కరణ, సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజలు సభకు తరలి రావాలని కోరారు. నాయకులు పడాల శంకర్, సాయిలు, నాగేశ్, ఇర్షాద్, లక్ష్మణ్, గంగన్న, పోశెట్టి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం


చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నందిపేట్: మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో గ్రంథాలయం అద్దె భవనంలో ఉందని, సరైన వసతులు లేక పాఠకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నూతన భవనానికి నిధులు, స్థలం మంజూరు చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్ కోరారు. స్పందించిన రాజారెడ్డి కలెక్టర్‌తో మాట్లాడి గ్రంథాలయ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంట ఇంద్రుడు, కొత్తూర్ రాజేశ్వర్, కిష్టాగౌడ్, మన్సూర్ భూమేశ్వర్, సెలిండర్ లింగం, పీరాజీ నాగరాజ్, కదిర్, సినిగిరి శ్రీను, తమ్మల్లా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు..


వసంత్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

బోధన్‌రూరల్: బోధన్ ఏఎంసీ డైరెక్టర్‌గా నియామకమైన వసంత్ రెడ్డి గ్రామపెద్దలు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆదివారం గ్రామంలో గ్రామపెద్దలు, గ్రామస్తులు శాలువ పూలమాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్‌చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు


ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఓవర్‌లోడ్‌ను అధిగిమించడానికి విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ ఏడీఈ కృష్ణ నేతృత్వంలో ఏఈ మనీషా పర్యవేక్షణలో పట్టణంలోని ఆలూర్ రోడ్డు శివారులో, అంగడి బజారు ప్రాంతంలో 100 కేవీఏ, 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, లైన్‌మన్లు పాల్గొన్నారు.

నేడు మీ-సేవ కేంద్రాలకు సెలవు


వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

బోధన్‌రూరల్: మండలంలోని అన్ని మీ-సేవ కేంద్రాలకు సోమవారం సెలవు ఉంటుందని ఆధార్, మీ-సేవ సీఎస్సీ ఆపరేటర్స్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం తెలిపారు. తెలంగాణ మీ-సేవ ఫెడరేషన్, ఆధార్ మీ-సేవ సీఎస్సీ ఆపరేటర్స్ అసోసియేషన్ 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో వార్షికోత్సవాలను హైదరాబాద్‌లో టీఆర్టీ కళాభవన్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. మీ-సేవ కేంద్రాలకు సోమవారం సెలవు మంజూరు చేయాలని తహసీల్ కార్యాలయంలో నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

అమెరికాలో త్రైత సిద్ధాంతంపై ప్రచారం

బోధన్: అమెరికాలోని జార్జియా అట్లాంటా నగర కేంద్రంలో గ్రేటర్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన దీపావళి వేడుకల్లో బోధన్‌కు చెందిన త్రైత సిద్ధాంతం-ప్రబోధ, సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు బుక్ స్టాల్ ఏర్పాటు చేసి త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం చేశారు. ఆవుల వెంకట రమణ, వనజ,నాగలలిత, నాగ రుద్రలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బీజేపీ సభ్యత్వ నమోదు



ఎడపల్లి: మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ మండల కో-ఆర్డినేటర్ ఇందల్వాయి కిషన్ ఆదివారం తెలిపారు. కార్యక్రమంలో లింబాద్రి, శ్రీధర్, కందగట్ల రామచందర్, మల్లెపూల శ్రీనివాస్, గెంటి శ్రీనివాస్, చిలక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవీపేట: మండల కేంద్రంతో పాటు బినోలలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ రాజేంద్రకుమార్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు సాయారెడ్డి, భగవాన్, గోపాల్, విజయ్, గంగాధర్, సంజీవ్‌రెడ్డి, వసంత్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	సింగం అగైన్ (హిందీ) -1.00 7.35; భూల్ భూలయ్యా-3 (హిందీ) - 4.10 10.45
స్క్రీన్-2	లక్కీ భాస్కర్(తెలుగు) -9.45 1.00 4.15 7.30 10.45
స్క్రీన్-3	అమరన్ (తెలుగు) -12.00 2.30 7.00 10.30
స్క్రీన్-4	క (తెలుగు) - 11.50 3.05 9.45; శ్రీమురళి బఘీర (తెలుగు) - 6.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగం అగైన్(హిందీ)-10.35,7.30; క - (తెలుగు) - 01.40; అమరన్ - (తెలుగు) - 4.30; భూల్ భూలయ్యా-3(హిందీ)-10.50
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30; భూల్ భూలయ్యా-3(హిందీ)-4.40; క - (తెలుగు) - 7.30; అమరన్(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	భూల్ భూలయ్యా (హిందీ)-9.35 4.10; సంగెం అగేన్(హిందీ)-1.00, 7.35,10.45
స్క్రీన్-2	సింగం అగైన్ (హిందీ)-9.25; క(తెలుగు)-12.35,7.15; శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50; భూల్ భూలయ్యా(హిందీ)-10.30
స్క్రీన్-3	బఘీర - (తెలుగు)- 12.10, 3.35, 7.00, 10.25
స్క్రీన్ -4	అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55; వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	75,572		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800